## చికెన్ వ్యర్థాలు తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

ఎర్రవల్లి చౌరస్తా, అక్టోబర్ 14 : అక్రమంగా చికెన్ వ్యర్థాలను తరలిస్తున్న బొలెరోపై కేసు నమోదు చేసిన ఘటన ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మధ్యరాత్రి తిమ్మాపూర్ స్టేజ్ వద్ద బ్లూకోర్టు సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా గ్రామంలోకి బొలెరో వాహనంలో అక్రమంగా చికెన్ వ్యర్థాలను తరలిస్తుండగా పట్టుకున్నారు. అనంతరం వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి వాహన యజమాని తంబరి రమేశ్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## ఎంబీబీఎస్ విద్యార్థికి సన్మానం

మదనాపురం, అక్టోబర్ 14 : మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన గడ్డమీది లావణ్య రాములు కుమారుడు సాకేత్ నీట్‌లో ప్రతిభ కనబర్చి ఎంబీబీఎస్‌లో సీటు సాధించడంతో సోమవారం బీఆర్ఎస్ నాయకులు సాకేత్, రాములును శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, మాజీ సర్పంచ్ రాంనారాయణ, నాయకులు బాలకృష్ణ, తిరుపతయ్య, రవికుమార్, మనోజ్‌కుమార్, రమేశ్‌యాదవ్, క్రాంతికుమార్ ఉన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న నాబార్డ్ ఏజీఎం మనోహర్‌రెడ్డి

పాన్‌గల్,అక్టోబర్14: మండలకేంద్రంలోని ఏపీజీవీబీ ఆధ్వర్యంలో సోమవారం నాబార్డు వారి సౌజన్యంతో విజిలెన్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాబార్డు ఏజీఎం మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకులు అందించే వివిధ రకాల సేవలు, సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి, బీమా యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్‌లో అర్హులైన ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కస్టమర్లు ఏటీఎం రూపే కార్డులను వాడి సమయాన్ని ఆదా చేసుకోవాలని, మోసపూరిత కాల్స్ వస్తే నమ్మకూడదని తెలిపారు. మోసపోయి డబ్బులు పోగొట్టుకుంటే వెంటనే 1930కి కాల్ చేయాలని సూచించారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, సంజీవ్‌రావు పాల్గొన్నారు.

## నేటి నుంచి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

గోపాల్‌పేట, అక్టోబర్ 14 : జిల్లా పశు సంవర్ధకశాఖ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి నవంబర్ 14 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రణాళికతో తెల్ల, నల్ల పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేయనున్నట్లు మండల పశువైద్యాధికారి ఆంజనేయులు సోమవారం ప్రకటనలో తెలిపారు.


BLOCK BUSTER నేడే చూడండి




దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

BLOCK BUSTER నేడే చూడండి




శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.00,2.15,6.00,9.15

BLOCKBUSTER HIT.. నేడే చూడండి




సంధ్య 35 - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ (టికెట్ ధర: 175/-,110/-,50/-) 11.15,2.15,6.15,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విజయవంతమైన 3వ వారం




సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.30,3.00,6.30,10.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

నేడే చూడండి BLOCK BUSTER HIT..




సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.00,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

THE BEST FAMILY ENTERTAINER

నేడే చూడండి




సప్తగిరి 70 ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 6.30PM ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ వెంకటరమణపద్మావతి - కాచిగూడ
MYTHRI MOVIE DISTRIBUTORS LLP